విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 17 డిసెంబర్ 2023 | 8పేజీలు

తిరుమలను కప్పేసిన మంచు దుప్పటి

---- పాపవినాశనం.. శ్రీవారి పాదాల మార్గాలను మూసివేసిన టిటిడి ----

విశాలాంధ్ర - తిరుమల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలను మంచు దుప్పటి కప్పేసింది. అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా తిరుమలలో వాతావరణం పూర్తిగా భిన్నంగా మారిపోయింది. తిరుమల అంతటా పొగ మంచు కమ్మేసి చిరుజల్లులు కురుస్తున్నాయి. దీంతో పగటి వాతావరణం రాత్రిని తలపిస్తోంది. పొగ మంచు కారణంగా తిరుమల తిరుపతి మధ్య ఘాట్ రోడ్లలో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలలో నెమ్మదిగా ప్రయాణించాలని భక్తులను, స్థానికులను టీటీడీ మైకుల ద్వారా హెచ్చరిస్తోంది. దీంతో చలి తీవ్రత పెరిగినప్పటికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని భక్తులు ఆస్వాదిస్తున్నారు. 15 ఏళ్లకు ముందు తిరుమలలో ఈ వాతావరణం చోటు చేసుకునేదని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదాల నివారణలో భాగంగా తిరుమలలోని సందర్శనీయ స్థలాలైనా పాపవినాశనం.. శ్రీవారి పాదాల మార్గాలను టిటిడి ముందస్తుగా పూర్తిగా మూసివేసింది. వాతావరణం యధావిధిగా నమోదయ్యే వరకు ఈ మార్గాలను మూసి ఉంచుతారు.

రాష్ట్ర గవర్నర్ రాక

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లాలో ఈ నెల 18,19 తేదీల్లో జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తేది 18 న బెంగళూరు నుండి బయలుదేరి ఉదయం 10.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని , మధ్యాహ్నం 3.00 గంటలకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ0లో జరిగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొని తిరుమలలో రాత్రి బస చేస్తారు. తేది.19 న ఉదయం 8 గంటలకు తిరుమల శ్రీవారిని దర్శించుకుని 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని గన్నవరం బయలుదేరి వెళ్లనున్నారు.

ఈనెల 23న

వైకుంఠ ఏకాదశి

- శ్రీవారి ఆలయంలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం
- 22న తిరుపతిలో 9 కౌంటర్లలో టైం స్లాట్ టోకెన్లు మంజూరు

విశాలాంధ్ర - తిరుమల : వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారం 10 రోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.పురాణాల ప్రకారం వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12 గంటలు ఇక్కడ 6 నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ 6 నెలలు దక్షిణాయణం. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది.ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ 10 రోజులలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది అనేది నమ్మకం. కాబట్టి వైకుంఠ ద్వార దర్శనం ఈ 10 రోజులలో ఏరోజు చేసుకున్నా అన్ని రోజులూ సమానమే. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శనానికి రావాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. గతంలో వలె ఈ సంవత్సరం కూడా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు పరిమితంగా

2లో

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో పెట్టుకుంటే

జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

----- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు -----

విశాలాంధ్ర - వి. కోట : అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీ నుండి ఏఐటియుసి, సిఐటియు, ఐద్వా సంఘాల తో కలసి నిరవధికంగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ధర్నా శిబిరం చేరుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి , ఎస్ నాగరాజు అంగన్వాడీ కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తన పాదయాత్రలో తను అధికా రంలోకి వస్తే అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయమైన సమస్యలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న వేతనం కన్నా వెయ్యి రూపాయలు

2లో

యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు

---- ఓటర్ నమోదు అధికారి హరిత ----

విశాలాంధ్ర - తిరుపతి: యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అని, ప్రతి ఒక్క యువత 18 సంవత్సరాలు రాగానే తమ భాధ్యతగా ఓటు హక్కును పొందాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి న్యూ భాలాజి కాలనీలోని ఎస్.డి.ఎచ్.ఆర్ డిగ్రి కళాశాలలో శనివారం ఓటర్లుగా నమోదు, ఓటింగ్ ప్రకియ, ఓటింగ్ విధి విధానాలుపై ఎన్నికల కమిషన్ రూపొందించిన స్వీప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ మన ప్రజాస్వామ్య విధానంలో ఓటు చాలా విలువైనదని, ఓటు వేయడం ద్వారా ప్రత్యక్షంగా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు వచ్చిన ప్రతి ఒక్క యువత ఓటరుగా తమ

2లో

ప్రతిభకు పురస్కారం

- ఉత్తమ సేవలకు జిల్లాకు అందిన అత్యుత్తమ పురస్కారం
- తనతో పాటు పతాకాలను పొందిన వారిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : పోలీస్ శాఖలో అహర్నిశలు చురుకుగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ప్రతిభావంతులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ డీజీపి డిస్క్ మెడల్స్ ను డిజిపి ప్రధానం చేస్తారు. అందులో భాగంగా ఈరోజు మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయం నందు రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి డిజిపి డిస్క్ మెడల్స్ ను ప్రధానం చేశారు.తిరుపతి జిల్లా ఎస్పిగా భాద్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సేవయే పరమావధిగా భావించి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పదం మోపారు. అంతే కాకుండా తిరుపతి కొత్త జిల్లా గా అవతరించినందునఆ దిశగా కూడా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఘటనలు సంభవాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 36 నాటు సారా గ్రామాలలో పరివర్తన చెందించి, పునరావాసంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి 32 గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దారు. అలాగే ఎర్రచందనం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారు. సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులు నిర్వహించి, మొబైల్ రికవరీ లు చేసి, దొంగతనాలను అదుపు చేశారు. అంతే కాకుండా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాలు, పండుగలు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి వారి పర్యటనలు, గవర్నర్, ముఖ్యమంత్రి వారి పర్యటనలు, ఈ నెలలో అకస్మాత్తుగా సంభవించిన వరదల సమయంలో పోలీస్ శాఖను అత్యుత్తమంగా ముందుండి నడిపించిన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., అత్యుత్తమ సేవలను గుర్తించి డిజిపి డిజిపి కమెన్డేషన్ డిస్క్ మెడల్ ను ప్రదానం చేసి, అభినందించి

2లో

జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి) ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం మోసం చేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఎన్నికలు సమీపించే రోజులు దగ్గర పడుతున్నా ఇప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజలను అలాగే రైతులను మోసం చేయడానికి ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. గత 12వ తేదీ నుండి అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కరించకపోగా తమ సిబ్బందితో తమ పార్టీ కార్యకర్తలతో బెదిరిస్తూ.. అంగన్వాడి సెంటర్ల తాళాలను దొంగలుగా పగలగొట్టడం పై ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గంతో పెట్టుకుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు టి. జి. సుజాత, డి. జ్యోతి, శ్యామల, అనిత, జీవిత, నాగభూషణ, శోభావతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి

(మొదటి పేజీ తరువాయి) మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుంది. సిఫారసు లేఖలు స్వీకరించబడవు. వైకుంఠ ద్వార దర్శన ఫలితం 10 రోజులు పాటు ఉంటుంది. కావున విఐపిలు, ఇతర భక్తులు తొలిరోజైన వైకుంఠ ఏకాదశి రోజు మాత్రమే దర్శనం చేసుకోవాలనే తొందరపాటు లేకుండా పది రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది. నేటి నుండి తిరుమలలో తిరుప్పావై పారాయణం ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17న ఆదివారం నుండి 2024 జనవరి 14వ తేదీ వరకు తిరుమల శ్రీ పెద్దజీయర్ స్వామి మఠంలో ఉదయం 7 నుండి 8 గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల కోసం ఎస్వీబీసీ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అదేవిధంగా తిరుమల ఆస్థానమండపంలో హైదరాబాదుకు చెందిన వేదాంత విద్వాంసులు డా. గోవర్ధనం స్వామినాథాచార్యులు నెల రోజుల పాటు ఉదయం 8 నుండి 9 గంటల వరకు తిరుప్పావై ప్రవచనాలు చేస్తారు.తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం ఘడియలు డిసెంబరు 17వ తేదీ తెల్లవారుజామున 12.34 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా ధనుర్మాస ఘడియలు 2024 జనవరి 14న ముగియనున్నాయి. అప్పటివరకు సుప్రభాతం సేవ ఉండదు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

ప్రతిభ కు పురస్కారం

(మొదటి పేజీ తరువాయి) ప్రోత్సహించారు. అలాగే తిరుపతి జిల్లా నుండి పోలీస్ శాఖకు అత్యుత్తమ సేవలను అందిస్తున్న ఏఎస్ఐ ప్రసాద్ రాజు డిసిఆర్బి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు చంద్రగిరి పోలీస్ స్టేషన్ వారికి కూడా రాష్ట్ర డిజిపి డిజిపి సిల్వర్ డిస్క్ మెడల్ లను ప్రధానం చేసి, అభినందించారు.డిజిపి సిల్వర్ డిస్క్ మెడల్ లను సాధించిన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,ని మరియు సిబ్బందిని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అభినందించి, వారు చేసిన సేవలు ఆదర్శప్రాయం అన్నారు.

యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు

(మొదటి పేజీ తరువాయి) ప్రాంతంలోని బూత్ లెవల్ ఆఫీసర్స్ ద్వారా గాని, అదేవిధంగా ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా ఇంటర్నెట్ ఉపయోగించుకొని తగిన ఆధారాలు సమర్పించి ఓటు హక్కును పొందవచ్చని తెలియజేసారు. అదేవిధంగా ఓటర్లలో అవగాహన కల్పించేందుకు డెమో ఈవియంలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవియంలలో తమకు నచ్చిన వారి గుర్తుపై బటన్ నొక్కడం ద్వారా ఓటు నమోదు అవుతుందని, తాము ఎవరికి ఓటు వేసారో ఆ విషయం చిన్న స్లిప్పులో పది సెకండ్ల పాటు కనిపించి బాక్స్ లోకి వెళ్లడం జరుగుతుందని కమిషనర్ హరిత వివరించారు. ఓటర్ కార్డు కూడా గుర్తింపు కార్డుగా ఉపయోగించుకోవచ్చున్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారమ్-6 ను, ఇప్పటికే బయట ప్రాంతాల్లో ఓటు వుండి ఇప్పుడు ఇక్కడికి మార్చుకోవాలంటే ఫారమ్-8 ధరఖాస్తులను ఉపయోగించుకోవాలని కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గం ఓటర్ అదనపు నమోదు అధికారి వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ జీవన్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పంటా

విశాలాంధ్ర - గూడూరు : అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటామనికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. సచివాలయ సిబ్బందితో అంగన్వాడి పాఠశాలలను నడిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని వెల్లడించారు. తుఫాను బాధితుల కు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన వారందరికీ ఆర్థిక సహాయం అందించాలని అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పూల చంద్రశేఖర్ , వేమయ్య, భాస్కర్ రెడ్డి, నాగభూషణం, సిద్ధయ్య, మూర్తి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

----- డీఈవో విజయేంద్ర రావు -----

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే తల్లిదండ్రులు, సమాజం గౌరవిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు అన్నారు. విద్యార్థి తన జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు విద్యార్థులు ఏకాగ్రత తో అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు శనివారం ఐరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల, నాంపల్లి, పుత్ర మద్ది లలో సందర్శించారు. ఈ సందర్భంగా డిఈఓ విజయేంద్ర రావు విద్యార్థి విద్యార్థినుల సబ్జెక్టులపై సామర్థ్యాన్ని పరీక్షించారు. అలాగే క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించి, తెలుగు, ఇంగ్లీష్, గణితం యందు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించాలని అన్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 రుషేంద్ర బాబు, ఎంఈఓ 2 దామోదర్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు శాంతకు మారి, భాష్యం హరిబాబు, హేమచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ, చిట్టేచర్ల, దీన్నార్లపల్లి, బాకరపేట పంచాయతీలలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం. ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాలను ఆవిష్కరించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు. దేవరకొండ సచివాలయం పరిధిలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని అన్నదాతల సమక్షంలో ప్రారంభించిన మోహిత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో నాయకులు సహదేవరెడ్డి ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయుర్వేద భవనం ఇక మహిళా మండలికి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఆంధ్ర మహిళా మండలికి దర్గా వీధిలోని ఆయుర్వేద భవనం స్థలాన్ని కేటాయించినట్లు ఆ మండలి అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి హర్షం వ్యక్తం చేశారు. శనివారం డాక్టర్ సీఆర్. రెడ్డి హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి వెనుక వైపున 195 అంకణాలు ఆంధ్ర మహిళా మండలికి సంబంధించిన స్థలం, భవనం ఉండేదన్నారు. ఏరియా ఆస్పత్రి అభివృద్ధిలో భాగంగా ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆ స్థలానికి బదులుగా శిథిలమైన ఆయుర్వేద ఆస్పత్రి స్థలాన్ని కేటాయించారని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్ - ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణకు చిత్తూరు జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ బి.సి వర్గాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాష ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ - ప్రిలిమినరీ పరీక్షల కు ఉచిత శిక్షణకు ఈనెల 22వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని,27 వ తేదీ నుంచి 50 రోజులపాటు 60 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ స్టడీ మెటీరియల్ అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు .ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రాతిపాదికన జరుగుతుం దన్నారు అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులు లిస్టు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తుతో జత చేయాలని తెలిపారు. తదితర వివర ముల కొరకు సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ తిరుపతి జిల్లా వారిని 9441456039 సంప్రదించాలని తెలిపారు.

పంచాయతీలో ఇకపై
నగదు రహిత లావాదేవీలు

: రవీంద్ర బాబు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :వరదయ్యపాలెం కార్యాలయం లోని సమావేశ మందిరం నందు.పంచాయతీలలో నగదు రహిత లావాదేవి లపై, పంచాయతీ కార్యదర్శులకు సూచనలు, ఆదేశాలు అందజేసిన సూళ్లూరుపేట రవీంద్రబాబు.ప్రజల నుండి పంచా యతీకి పన్నులు రూపంలో వసూలు చేసే ఇంటి పన్నులు,జరిపే వివిధ రకాల లావాదేవీలు నగదు రూపం లో కాకుండా,ఆన్లైన్ రూపంలోనే ప్రజలు జమ చేయాలని ఆయన సూచించారు.

ఎస్వీ వైద్య కళాశాల అనస్తీసి విభాగంలో
"పోకస్ " మీద వర్క్ షాప్

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్వీ వైద్య కళాశాల, అనస్థీషియా విభాగము నందు " పోకస్" వర్క్ షాప్ అనస్థీషియా విభాగము మరియు క్రిటికల్ కేర్ యూనిట్ తిరుపతి వారు కలసి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ను అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖరన్, రుయా సూపరిండెంటెంట్ డా.రవి ప్రభు, అనస్థీషియా హెచ్ ఓ డి డా.రాధా, మరియు ఇతర ఫ్యాకల్టీ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఫాకల్టీ గా డా.కార్తిక్ ,డా.సూర్య ప్రకాష్ యశోద హాస్పిటల్స్ నుంచి,డా.సునీల్ ,ఉస్మాని యా హాస్పిటల్ హైదరాబాద్ నుంచి,డా.సింధు వైజాగ్ అపోలో నుంచి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి. వైద్య కళాశాల వైద్య సిబ్బంది, మరియు కడప మెడికల్ కాలేజీ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోజు రోజుకి పెరిగి పోతున్న వైద్య విద్యా ప్రమాణాలకి అనుగుణంగానే ఇప్పుడు జరిగే వర్క్ షాప్ అందరి విద్యార్థులకు ఉపయోగ పడుతుంది అని ,దీని ద్వారా రోగులకు కూడా మరింత ఆధునిక వైద్యం అందించడం జరుగుతుంది అని తెలియ చేశారు.ఈ కార్య క్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్య క్రమం లో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ తిరుపతి యూనిట్, (ఐ ఎస్ సి సి ఎం), తిరుపతి,యూనిట్ అధ్యక్షులు డా మదన్ మోహన్ రెడ్డి ,సెక్రటరీ డా.జీవన్, కోశాధికారి డా.రాణా ప్రతాప్ మరియుఎస్ వి వైద్య కళాశాల, వైద్య అధ్యాపకులు డా.శ్రీనివాసరావు సూరి శెట్టి, డా.శ్రీనివాస్ యాదవ్, డా.విజయ్ భాస్కర్, డా.సునీల్,డా మైథిలి, డా.జ్యోతిక ,డాక్టర్.కిరణ్, ఆశ్ర హాస్పిటల్, డాక్టర్ ఆనంద్ శ్రీకర్ హాస్పిటల్ , మరియు డాక్టర్ హేమంత్ అమర హాస్పిటల్ నుంచి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి జగనన్నకే సాధ్యం

- ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి

విశాలాంధ్ర- రామచంద్రాపురం : సంక్షేమ పథకాలు అమలు చేయడం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని మండల పరిషత్ అధ్యక్షుడు ఏవి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రజాప్రతినిధులతో అన్ని పంచాయతీలోని గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజా ప్రతినిధులు చర్చించారు ఆయా పంచాయతీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అనంతరం అనంతరం ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని గ్రామాలలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగు నీటి సమస్యలు, వీధి దీపాలు, నిత్యం తలెత్తే సమస్యలను అధి కారులు ప్రజాప్రతినిధులు కలిసి పరిష్కరించాలని తెలియ జేశారు. వర్షా కాలం కారణంగా గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మన ముఖ్యమంత్రి జగనన్న మాట ఇచ్చిన విధంగానే జనవరికి పెన్షన్లు 3000 పెంచారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు , ఎమ్మార్వో చిన్న వెంకటేశ్వర్లు, సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, తిరుచానూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,సర్పంచులు కాకర్ల వేణుగోపాల్ నాయుడు, వైస్ ఎంపిపిలు లావణ్య చంద్రబాబు ,కవిత భాస్కర్ యాదవ్,,ఎంపీటీసీలు జ్ఞానమ్మ సిద్ధమని రెడ్డి, మంజుల,కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ వేణి, ఎద్దుల రాజేష్,జి మునేంద్ర బాబు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యువతరం ఆలోచనా విధానమే కీలకం

: ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కరరావు

విశాలాంధ్ర- రామచంద్రాపురం : యువతరం ఆలోచనా విధానమే కీలకమని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రీసెర్చ్ - డెవలప్మెంట్ డీన్ ప్రొ. ఎస్. విజయ భాస్కర రావు అన్నారు. వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు యం. ఫార?(శ్రీ (2020-2022 బ్యాచ్) విద్యార్థులకు నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవంతో ఆయిన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించు కోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమను . తాము ఉపాధిని సృష్టించే వారిగా ఎదిగేలా తీర్చిదిద్దు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యం. సుమలత మాట్లాడుతూ విద్యార్థుల సమాజాభివృద్ధికి పాటుపడాలని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బంగారు పతకాలతో పాటు పట్టభద్రులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, యం. ఫారశీ విద్యార్థిని విద్యార్థులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర-కోట:- తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైకాపా సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని కర్లపూడి పంచాయతీలో వరద బాధితులకు 25 కేజీల బియ్యం ,రెండువేల ఐదు రూపాయల నగదును శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను కారణంగా కర్లపూడి పంచాయతీ తీవ్రంగా నష్టపోయిందని దీనిపై ఉన్నతాధికారుల దృష్టికికూడా తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,గ్రామవాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సర్వసభ్యసమావేశం లో ఎంపిపి.నాగరాణి

విశాలాంధ్ర-వెదురుకుప్పం:ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీపీ నాగరాణి అన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు లో సర్వసభ్యసమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు ప్రగతి నివేదిక వివరించారు.పాఠశాలల పరిధిలో పనిచేసే సీఆర్పీ ల పనితీరు మార్చుకోవాలని జెడ్పిటిసి సుకుమార్ మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర రావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం దేవరగుడి పల్లి సర్పంచ్ ఆశీర్వాదం మాట్లాడుతూ పశువైద్యశాలలో మందులు లేవని, ప్రత్యేక క్యాంపులు నిర్వహించలేదని సభదృష్టికి తెచ్చారు.ఆర్టీసీ బస్సు సౌకర్యాల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్ కోరారు.అనంతరం ఎంపీడీఓ ప్రేమ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సర్వసభ్యసమావేశం కు హాజరుకాని ప్రభుత్వ శాఖల అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని వివరించారు.ఈ సమావేశంలో ఏపీఓ ఇందు,వ్యవసాయ అధికారి వనిత,ఏపీఎం కవిత,ఐసీడీఎస్ సూపర్వైసర్లు శకుంతల,భారతి, విద్యుత్ శాఖ ఏఈ రామాంజనేయులు,తదితర అధికారులు ఎంపిటిసి సభ్యులు,సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి సహకరించండి

-ఎంఈవో అంబటి బాలయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రులు సహకరించాలని మండల విద్యాశాఖాధికారి అంబటి బాలయ్య విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతీబాయి పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎంఈవో అంబటి బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. ఇందులో భాగంగానే విద్యాపరంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి ప్రతి నెలా తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తు న్నామన్నారు. ఇలా సమావేశాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో లోపాలు తెలుసుకుని వాటిని సరిదిద్దడానికి ఉపయోగపడుతుం దన్నారు. అనంతరం ఆయన అదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలను సోనియా గాంధీ దృష్టికి తీసుకెళతా

---- కేంద్రమంత్రి చింతామోహన్ ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియాగాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తిలో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షకు శనివారం ఆయన సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ... వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందన్నారు. ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా భాగస్వాములు అయినందున అంగన్వాడీ సమస్యను సోనియా గాంధీతో చర్చిస్తామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వలె పే స్కేలు అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు అన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు గంధం మణి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి

--- బొజ్జల రిషితారెడ్డి ---

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శని వారం ఆమె రాజీవ్ నగర్ లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ నగర్ లో మౌలిక వసతులు లేక తాము పడుతున్న బాధలు స్థానికులు ఆమెకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే ఈ సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, యూనిట్ ఇంచార్జి కిట్టు, బూత్ ఇంచార్జి యశ్వంత్, నాయకులు గుర్రప్ప శెట్టి తదితరులు పాల్గొన్నారు.

TENDER NOTICE – DRDA, CHITTOOR

Roc.No. DRDA/D/1436/2019 **dt. 16.12.2023**

The following items are required for Tamarind unit. The interest tenderers can apply Tenders with specifications The last date for tender is 19.12.2023 up to 3.00 PM. The tenders will be opened on same day at 5.00 PM at DRDA, Office Chittoor, 1st floor, Jyotirao Pule Bhavan, New Collectorate Compound, Greamspet, Chittoor.

I. TAMARIND DESEEDING MACHINE:

SL. NO	DESCRIPTION MACHINE	QUAN TITY
1	Portable SS Troly With Breaks For 250 Liters Caps Veselle, Low Height and 30 to 50 LPM Centrilugal SS pump With Switch Board and 1 inch SS brided flexible hose HSN 9402	1 No.
2	Portable Ss Troly With Breaks For 250 Liters Caps Veselle, Low Height and 30 to 50 LPM positive displacement SS pump With Switch Board and 1 inch SS brided flexible hose HSN 9402	1 No.
3	1 Inch SS brided flexible hose with straight and conical fittings at both ends 5 mts long HSN Code 8307	2 Nos.

II. TAMARIND FRUIT COVER REMOVAL MACHINE:

SL. NO	DESCRIPTION MACHINE	QUAN TITY
1	MOC – High Quality midsteal.cap.200 to 250 Kgs / hour – Power 2 HP Single Phase HSN Code 8543	1 No.
2	Tamarind Fruit double head seed removal machine without stand – MOC – High Quality midsteal.cap. 50 to 70 Kgs / hour – Power 1.5 hp Single Phase HSN Code 8543	2 Nos.

B. AUXILIARY EQUIPMENT:

SL. NO	DESCRIPTION MACHINE	QUAN TITY
1	WEIGHING MACHINE (ELECTRONIC)	
	300 KG CAPACITY	1 No.
	15 KG CAPACITY	1 No.
2	OIL FREE AIR COOLED COMPRESSOR	1 No.
	Number of Stage : 2	
	Number of Cylenders : 2	
	Piston Displacement 6000 LPM	
	Maximum Pressure 9 KSC	
	Tank Capacity 80 Liters	
	Motor HP 1.5 kw. Output air shall be oil free	
3	HAND OPERATED PALLETTRUCK	2 Nos.
	Capacity 2000 KG	
	Fitted with front rubber wheels and rear CI rollers	
	Fork lowered Ht. 90 mm. lift 95 mm Fork length 1090 mm	
	Overall width 530 mm	
	Distance between forks 230 mm	
4	EXHAUST FANS	4 Nos.
	Impeller diameter 18" Speed of the impeller 1400 RPM, Power– 345 watts (approx) single phase, 1.55 A-max, free air – 6800 Cu M/h. Sound level – 65 -70 Db	

SL. NO	DESCRIPTION MACHINE	QUAN TITY
5	FIRE EXTINGUISHERS	4 Nos.
	Fire extinguishers of different types to be provided at appropriate places as a safety precaution	
6	AIR CURTAINS	4 Nos.
	Max.free air: 1250 Cu/m Width of the air curtain: 1.5 meters **"Two air curtains are to be provided at the entrance and exit of the processing hall"**	
7	HIGH PRESSURE WATER CLEANER	1 No
8	BOTTLE INSPECTION CONVEYOR	1 No.
	Conveyor of the inspection of the filled bottles, provided with AIS1304 slat band belt with chain wheels, adjustable side guides, inspection lights, variable speed drive, motor starter etc.,	
9	LUG CAPPING MACHINE	1 No.
	For capping filled Garlic and Ginger filled bottles. Provided with rotary capping head,MS frame work, feeding mechanism for feeding bottles to the capping head, slat band conveyor for feeding and discharging the bottles, drive, motor, starter and all other accessories for the complete operation of the unit.	
10	AIR COMPRESSOR	1 No.
	With drier for moisture fee and oil free air. Air cooled type compressor with pre-filter, oil removing filter, air receiver, motor, starter and all other accessories for the smooth operation of the unit. 300 Lcap	
11	PLASTIC CRATES	100 Nos
	Perforated crates for handling dimensions (cm) 57x37x16. 35 L cap	
12	CYLINDRICAL STORAGE BINS	5 Nos
	1) cap – 200 lts. With lid and handle	
	2) cap – 100 lts. With lid and handle	
13	TABLES FOR CLEANING (SS)	2 Nos.
	1.8 M (L) 0.6 M (B) 0.8m (H)	

C. LABORARY EQUIPMENT:

SL.NO	DESCRIPTION OF MACHINE
1	UV SPECTROPHOTOMETER
2	TOLUENE CO-DISTILATION UNIT
3	LABORATORY OVEN

SL.NO	DESCRIPTION MACHINE
4	LABORATORY GRIN DER
5	ANALYTICAL BALANCES 2 NO.

Sd/- D.M.K. Tulasi
Project Director
DRDA, Chittoor

సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయి అవగాహనకల్పించడం కోసమే

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ, అర్హత కల్గిన లబ్ధిదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే లక్ష్యంగా "వికసిత్ భారత్ సంకల్ప" యాత్ర సాగుతుందని వైకాపా సత్యవేడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వలరెడ్డి పేర్కోన్నారు. శనివారం వరదయ్యపాళెం మండలంలోని బత్తలవల్లం గ్రామ సచివాలయంలో భాజపా మండల అధ్యక్ష్యుడు పురుషోత్తం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కందెల లోకేశ్వరి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న ఓడూరు ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల పట్ల అవగాహన కొరవడి, అర్హత ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను పొందలేకపోవడాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాల లబ్ధి చేకూరేలా ప్రతిష్టాత్మకంగా వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో అర్హత ఉన్న లబ్ధిదారులకు మేలు జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, తమ గ్రామ సచివాలయాల్లో జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమ లక్ష్యాన్ని సాకారం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా కిసాన్ మోర్చ వైస్ ప్రెసిడెంట్ వాకాటి బాబురెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చ కార్యదర్శి కుమార్, బిజేపి జిల్లా యూత్ కార్యదర్శి అన్వేష్, బిజేపి జిల్లా ఎస్సీ సంఘం కార్యదర్శి ప్రసాద్, మండలం స్థాయి వైద్య, వ్యవసాయ, రంగానికి సంబంధించిన అధికారులు గ్రామ సెక్రటరీ పద్మనాభ రాజు, సచివాలయం సిబ్బంది, వైయస్ఆర్ సీపీ నాయకులు, గిరి రెడ్డి, శీను రెడ్డి,నంద, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మె సందర్భంగా ర్యాలీ, బిక్షాటన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోవడంలేదని ఈరోజు పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం నుంచి పెట్రోల్ బంక్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బిక్షటన చేయడం జరిగినది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని అంగన్వాడీల దగ్గర వెట్టి చాకిరి చేయించుకుని అనేకమైన పనులు చేయించుకుని వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని నిమ్మకు నీ రెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు డి మహేష్ దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి వై నందయ్య అంగన్వాడి వర్కర్స్ ముని కుమారి, విజయ కుమారి, ధనమ్మ, రాధా, హైమావతి, అంబికా లలిత ప్రమీల, అన్నపూర్ణ, యశోద, తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన స్టేట్ యూత్ సెక్రెటరీ

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన స్టేట్ యూత్ సెక్రెటరీ ముప్పాళ్ళ సుబ్రమణ్యం..ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర యూత్ సెక్రెటరీ గా నియమించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన ముప్పాళ్ళ సుబ్రమణ్యం వీరితో పాటు విజయ ,కుమార్ ,రవిశం కర్. తదితరులు పాల్గొన్నారు. చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి సహకారంతో బైరెడ్డిసిద్ధార్థ రెడ్డి అధ్యక్షతన ఏడు నియోజకవర్గాలు ఎమ్మెల్యేలతో కలిసి పార్టీని బలోపేతం చేయాలని సాధించడమైనది.

ప్రతి అంగన్వాడీ కార్యకర్తకూ

రెండు సెంట్లు భూమి

---- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తి నియోజక వర్గం పరిధిలో పని చేసే ప్రతి అంగన్వాడీ కార్యకర్తకూ ఇంటి నిర్మాణం కోసం రెండు సెంట్లు భూమి ఇస్తామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమం శనివారం నాటికి ఐదవ రోజుకు చేరింది. ఈ నిరసన కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంఘీభావం తెలియచేశారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలియచేశారు. అనంతరం ఆయన అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పెరిగిన నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలనే న్యాయమైన డిమాండుతో ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ జగన్ ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించుకుండా అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పగుల గొట్టి సచివాలయ ఉద్యోగులచే కేంద్రాలు నిర్వహించడం ఎంతవరకు న్యాయమని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీల న్యాయమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక శ్రీకాళహస్తిలో అంగన్వాడీలు ఆందోళన కొనసాగించే అన్ని రోజులూ తానే భోజన వసతి కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మెనూకు సరిపడా సరుకులు అందజేస్తామన్నారు. అవసరమైతే అంగన్వాడీల కోసం శ్రీకాళహస్తి ప్రాంతంలో పరిశ్రమల సహకారం తీసుకుంటామన్నారు. అంగన్వాడీల ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరించడానికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దశరథాచారి, రంగినేని చెంచయ్య నాయుడు, విజయకుమార్, చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి సికింద్రాబాద్ కు చెందిన దారవి గిరిషీత సాయి తులసి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రూ.లక్ష విరాళంగా అందించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసల కుమారస్వామి, హేమంత్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్ధికి శ్రద్ధ జ్ఞానం గొప్ప భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యార్థి దశలో జ్ఞానార్ధన పై శ్రద్ధ పెడితే గొప్ప భవిష్యత్తుకు పుణాధి లాంటిదని హెచ్ఎం గోవిస్వామి(ఎస్ఎస్ కొండ ఉన్నత పాఠశాల హెచ్ఎం) అన్నారు. శనివారం మధల పరిధి లోని డీఎం పురం ఉన్నత పాఠశాల ఆవరణంలో హెచ్ఎం కేశవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని విద్యార్థులను తల్లిదండ్రులు కూడా విద్యాభ్యాసానికి ప్రోత్సాహించాలని సూచించారు. నైతిక విలువలతో కూడిన విద్య ఆవస్యకతను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి,వెంకటరమణయ్య,డిల్లీబాబు,రాములు,రంజిత్‌కుమార్.దేశయ్య, ఆష,వ్యాయామఉపాధ్యాయుడుతిరుమలరాజుపలువురుపాల్గొన్నారు.

అడుగులు వేస్తూ..ఆత్మీయత పంచుతూ..!

- రెండవ రోజు పద్మావతీ పురంలో పర్యటన
- గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధిని వవరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనుల గురించి తెలుసుకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పాదయాత్రగా అడుగులు ముందుకు వేస్తూ గడప గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై ఆత్మీయతను పంచుకున్నారు. తిరుపతి రూరల్ మండలం పద్మావతీ పురం పంచాయతీ పరిధిలో రెండవ రోజు శనివారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నామని, తాము అడగకనే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి పట్ల సానుకూలత వ్యక్తం చేయగా వచ్చే ఎన్నికల్లో తమ బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. గుమ్మం ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీ పట్ల జనం ఆత్మీయతను ప్రదర్శిస్తూ హారతులతో స్వాగతం పలికారు. ప్రతి వీధిలో మహిళలు చెవిరెడ్డి లక్ష్మీకి ఎదురేగి పూలతో సాదర స్వాగతం పలికారు. చెవిరెడ్డి లక్ష్మీ ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టగా ప్రజలు నీరాజనం పలికి విజయవంతం చేశారు.

ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా రైనీడే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ఎంజి స్ట్రీట్ నందు ఉన్న ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ నందు రైనీ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ పిల్లలకు వర్షాకాలం లో ఏ విధమైన దుస్తులను ధరించాలి, ఎలాంటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఇన్‌ఛార్జి ప్రశాంతి ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి శ్రీలత వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రి ప్రైమరీ టీచర్ సారిక, జీవిత, జానకి పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,పాఠశాల స్థాయి 'విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు .సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీవాణి తెలిపారు. ఈ ప్రదర్శనలో వ్యక్తిగత విభాగంలో ఇర్షద్ ఖాన్ , 'రెయిన్ అలారమ్ మరియు మెటల్ డిటెక్టరు' అనే అంశంలో మొదటి స్థానము అబ్దుల్ సలామత్ చేప వ్యర్థాల నుండి బయో డీజిల్ ఉత్పత్తి' అనే అంశంలో ద్వితీయ స్థానం ,మదీహ సమన్, 'పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం అనువర్తనాలు' అంశంలో తృతీయ స్థానంలో నిలవగా సామూహిక విభాగంలో సబీహ ఫిర్దోస్ మరియు వారి టీం 'ఆధునిక వ్యవసాయ- సాంప్రదాయ వ్యవసాయం 'అనే. అంశం లో మొదటి స్థానం రెడ్డి రేవతి మరియు వారి టీం 'వర్షపు నీటిని సేకరించుట' అనే అంశం లో రెండవ స్థానంలో హుమేరా అక్సా మరియు వారి టీం 'సోలార్ విద్యుత్తు తో వ్యవసాయం 'అనే అంశంలో మూడవ స్థానంలో నిలిచారు. వీరు 19వ తేదీ మండల స్థాయిలో పులిచెర్ల లో జరుగు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు ,రాజేంద్ర, వేణుగోపాల్, రహ్మత్ భాషా, గుర్రయ్య ,రేణుకదేవి ,చంద్రబాబు ,పూల రాజేంద్ర ,సైదుల్లా సాహెబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

ఆడుదాం ఆంధ్రా.. కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలం లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టినా నారాయణ వనం గ్రామ సచివాలయలల పరిధిలో నిర్వహించే ఆడదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, చిత్తూరు జిల్లా ఫైనాన్సర్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులు చదువులతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు క్రీడల ద్వారా యువతకు ఉత్సాహంతో పాటు మానసిక ధైర్యం శక్తి చేకూర్తాయని ఎమ్మెల్యే అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించు కోవాలంటూ ఆయన కోరారుప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు కబడ్డీ వాలీబాల్ క్రికెట్ బ్యాట్మెంటన్ షటిల్ రింగ్ బాల్ కోకో అంటే క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన కిట్లను బ్యాట్లు షటిల్ బ్యాట్లు వాలీబాల్సులో రింగ్ బాల్స్ క్రికెట్ సంబంధించిన అన్ని కిట్లను పంపిణీ చేశారు యంపిడిఓ కృష్ణమూర్తి మేజర్ పంచాయతీ ఈవో షణ్ముగం సీనియర్ నాయకుడు ఆర్ డి ఏకాంబరం గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు ఉపాధ్యా యులు పిటీ మాస్టర్ గ్రామ సచివాల అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారికర్ టెక్నాలజీ "లో ఈ.ఎస్.ఐ. వారిచే మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక కరకంబాడి రోడ్ లోని.. "పారికర్ టెక్నాల జీ.. సంస్థలో శనివారం తిరుపతి కార్మిక రాజ్య బీమా (ఈ.ఎస్.ఐ) ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాం పు నిర్వహించారు. ఈ.ఎస్.ఐ. కార్పొరేషన్ ఆదేశాల మేరకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెడికల్ క్యాంపు లో సంస్థలో పనిచేసే సుమా రు 225మందికి వైద్య పరీక్షలు జరిపి, అవసరం అయిన వారికి ఈ.సి.జి .,రక్త పరీక్షలు నిర్వహించి మందు లను అందజేశారు. ఈ మెడికల్ క్యాంపులో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్స్..ధనలక్ష్మి, అస్టిన్ రాజు ,ఆయుష్ డాక్టర్...స్వప్న మంజరి , హెడ్ నర్స్అనసూ యమ్మ,నర్స్సుమతి,శ్రీకాంత్,భూపాల్తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరులో శనివారం కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుమలకు పాదయాత్ర వెళుతున్న శ్రీవారి భక్తులకు ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు ప్రతి ఏటా అన్నదానం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాలు పాల్గొన్నారు.

వైభవంగా విరూపాక్షమ్మ కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ దిగువ మూర్తి వారి పల్లెలో వెలసిన విరుపాక్షమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వరూపానంద స్వామి విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రవచనాలు చేశారు ఆలయానికి విచ్చేసిన స్వరూప నంద స్వామికి ఆలయ ధర్మకర్తలు గురుస్వామి, మల్లికార్జున కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంగన్వాడీల నిర్వహణపై సర్పంచ్ ఫైర్

విశాలాంధ్ర- వెదురుకుప్పం:మండలంలోని కురివికుప్పం పంచాయతీ అంగన్వాడి కేంద్రాల్లో విధులనిర్వహణ సరిగా లేదని స్థానిక సర్పంచ్ అబుల్ రెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇద్దరు ఆయాలు పనిచేస్తున్నప్పటికీ పరిశుభ్రత పాటించడం లేదని అన్నారు. పోషక ఆహారం వండే వంట సామాగ్రి వారం రోజులుగా కడక్కుండా దుర్వాసన వస్తుందని, అలాంటి పాత్రలలో వంటలు వండితే పిల్లలు అనారోగ్యం పాలు కాక తప్పదని ఆయన అన్నారు.గతంలో చాలా సార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ సాగాలని ఆకాంక్షిస్తున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా నిర్వహణ జరగలేదని అన్నారు. అంగన్వాడి వర్కర్ పోస్టు ఖాళీగా ఉన్న భర్తీ చేయడంలో చర్యలు తీసుకోలేదన్నారు . ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లా అధికారులకు విన్నవిస్తామని ఆయన తెలిపారు .ఇదే విషయమై కార్వేటినగరం ప్రాజెక్టు సిడిపిఓ పద్మ సునంద వివరణ కోరగా కురిగుప్పం అంగన్వాడీ కేంద్రంలో పనిచేసే ఆయాలకు అత్యవ సరమైన నిమిత్తం సెలవు ఇవ్వడం జరిగిందని, అనంతరం 12 వతేదీ నుంచి ధర్నాలో పాల్గొనడం వల్ల ఆ సెంటర్లో అలాంటి సమస్య వచ్చి ఉండొచ్చు అన్నారు. అయితే నేను తక్షణం పరిశీలన చేసి పరిస్థితిని చక్కపెడతామని ఆమె వివరించారు.

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం కల్లూరు పాఠశాలలో శనివారం హెచ్ఎం శ్రీవాణి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రుల సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు మంచి ప్రగతిని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలు మరింత కీలకమని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలిపారు. రాబోవు రెండు నెలలు పరీక్షలకు మరింత కీలకమని విద్యార్థుల భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు మరింత శ్రద్ధ తీసుకొని టీవీ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని వారిని శ్రద్ధగా చదివే విధంగా చూడాలని, అలాగే ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ నేత ఆలం శ్రీధర్ నాయుడు మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వెలంపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత ఆలం శ్రీధర్ నాయుడు (58) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈయన తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలం హరికృష్ణకు స్వయానా సోదరుడు. ఆలం శ్రీధర్ నాయుడు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వెలంపాడు గ్రామానికి వెళ్లారు. ఆలం శ్రీధర్ నాయుడు భౌతిక కాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. టీడీపీ అభివృద్ధి కోసం శ్రీధర్ నాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన నెమరు వేసుకున్నారు.

పల్లి నిద్రకు పిలుపునిచ్చిన ఎస్సై రామ్మోహన్

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని చిత్తపార గ్రామం రాష్ట్ర సరిహద్దులలో ఉండడంతో పల్లెనిద్ర ప్రారంభించిన ఎస్సై రామ్మోహన్, చిత్తపారు గ్రామంలో గ్రామస్థులతో మమేకమై నేటి రాత్రి ప్రజలతో మాట్లాడుతూ ప్రజలకు ఎవరైనా భయభ్రాంతులను గురిచేసే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, సమాచారం మేరకు గ్రామంలో అంతర్రాష్ట్ర మద్యం విక్రయిస్తున్నారని మరియు నాటు సారా విక్రయిస్తున్నారని తెలిసింది గతంలో కేసులు ఉన్నవారు కూడా వాళ్ళ వైఖరిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కేసులు మూడుసార్లు కన్నా ఎక్కువైనట్లయితే పిడిఆర్ యాక్ట్ కింద అమలు చేస్తామని తెలియజేశారు, అదేవిధంగా నాటు తుపాకులు వినియోగిస్తున్నారని వాటిని సరెండ్ చేయాలని తెలిపారు, కోడిపందాలు, జూదాలు వంటి వాటిలో పట్టుబడిన వారిని చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఉన్నత పాఠశాలలో

సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కుసుమాంబ ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ చైర్మన్ రస్నా ప్రారంభించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నందు పాఠశాల లోని విద్యార్థులు తెలుగు, సాంఘిక శాస్త్రం, జీవ శాస్త్రము, రసాయన శాస్త్రము నకు చెందిన పలు నమూనాలను తయారుచేసుకువచ్చి ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను తిలకించడానికి గ్రామస్తులు ఇతర పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన ఆవిష్కరణలను చేసి తమకు తాముగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా సైన్స్ లో ప్రయోగాలను చేయాలని అందుకు తగిన కృషి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా చూపాలని కోరారు. అనంతరం విద్యార్థులు తయారు చేసుకోవచ్చిన పలు నమూనాలను పరిశీలించి ఉత్తమ నమూనాగా ఎంపికైన వారికి సర్పంచ్, పాఠశాల చైర్మన్ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముబారక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టం 2022,యాక్ట్ (27/23)ను

రద్దు చేయాలి : మాజీ మంత్రి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఆంధ్ర ప్రదేశ్ నూతన భూ హక్కుల చట్టం-2022(యాక్ట్ 27/2023) ను రద్దు చేయాలని కోరుతూ చిత్తూరు పార్లమెంటు లీగల్ సెల్ సభ్యులు మాజీ మంత్రి ఎన్. అమరనాథరెడ్డి గారి ద్వారా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి శనివారం వినతిపత్రం సమర్పించారు. పెద్దపంజాణి మండలంలోని పెద్దకాపల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తిరుగుతున్న ఆయనను జిట్టం వారిపల్లెలో వారు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక మైన ఈ చట్టం ప్రకారం ప్రజలందరూ స్థిరాస్తి హక్కులను కోల్పోయి కష్టాల్లో పడి తీవ్రంగా నష్టాలు పాలవు తారని వివరించారు. ఈ సమస్య పై న్యాయవాదులు ఆందోళన చేస్తున్నారన్నారు. ఈ చట్టం రద్దు చేసి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వ%శీ% పై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు లీగల్ సెల్ సభ్యులు కే.లక్ష్మి పతి, ఎల్. భాస్కర్, కే.జగదీష్, ఎస్. లక్ష్మణ్, షేక్ షరీఫ్, ఇ.కృష్ణప్ప , వి.చంద్రశేఖర్ తదితరులున్నారు.

నిరంతరాయంగా బోగస్ ఓట్లు నమోదు

సహకరిస్తున్న కొందరు అధికారులు... - 5 రోజుల్లో 10వేల ఫామ్ 6 దరఖాస్తులు...

అరికట్టకపోతే ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఆమరణ నిరాహారదీక్ష...

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 2017 నుంచి దొంగ ఓట్లు నమోదుపై విచారణ...

తిరుపతి ప్రెస్ క్లబ్ లో టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి" ఉద్ఘటన...

విశాలాంధ్ర - తిరుపతి : చంద్రగిరి నియోజకవర్గంలో నిరంతరాయంగా బోగస్ ఓట్లు నమోదవుతున్నాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికలు ముగిసిన తర్వాత అక్కడి నుంచి వచ్చిన ఎమ్మె ల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 5వ తేదీ నుంచి 9వరకు ఫామ్ 6 ద్వారా 10వేల ఓట్లు నమోదుకు దరఖాస్తులు చేయించారని ఆరోపించారు. ఇన్ని వేల దరఖాస్తులు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. 6 నెలలుగా పోరాటం చేయడంతో 22వేలు రిజెక్ట్ చేశారని మళ్లీ 10వేలు దరఖాస్తులు పుట్టుకు వచ్చాయన్నారు. ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి ఏం సందేశం ఇస్తున్నారని ఎమ్మెల్యేను నిలదీశారు. వైసీపీ లీడర్లు సర్పంచులు, ఎంపీటీసీ ఉన్న చోట ఎక్కువ ఫామ్ 6లు వస్తున్నాయన్నారు. తుమ్మలగుంట 700, పాడిపేటలో 960,పాకాల,మంగళం, దామినేడు 600, చంద్రగిరి టౌన్ నందు పలు బూత్ లలో 1000 పైగా, మరియు పలు పంచాయతీలలో దరఖాస్తులు వచ్చాయని ఆధారాలను మీడియా ఎదుట ఉంచారు. ఎమ్మెల్యేకు ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఈ చర్యలకు పాల్పడ్డుతున్నారన్నారు. తుమ్మలగుంట నందు 6 పేర్లతో 54 ఓట్లకు ఫామ్ 6 రావడం ఏమిటని మండిపడ్డారు.ఒక్క మంగళం పంచాయితీ నుంచి 1000 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే చేష్టలకు విసిగిపోతున్నామన్నారు. ఏకంగా మహిళ బిఎల్వోలను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పది మందికి కనిపించే ఆయన రూపం వేరని.. ఎవ్వరికి తెలియని అసలు రూపం వెరే ఉందన్నారు. నాపై కూడా 4 కేసులు సృష్టించారని, నేను కూడా ఆయన బాధితురాలిన్న ఆమె ఆడవాళ్ళ జోలికి వస్తే మాత్రం చూస్తు ఊరుకోమన్నారు. ఆయన అసలు రంగు ఆధారాలతో పాటు బయట పెడుతానన్నారు. ఏ రకంగా చూసినా ఎక్కడా న్యాయం జరగలేదు.. ఓటర్లు విసిగివేశారిపోయారన్నారు. ఖచ్చితంగా 2024లో తెలుగుదేశం జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తంచేశారు.ఓపికనశి ంచిపోతుంది ...చేసిన తప్పులు మళ్లీ మళ్లీ చేస్తున్నారు. తప్పులకు పచ్చా త్తాపం పడుతారు అని అన్నారు. చంద్రగిరిలో జరుగుతున్న అన్యాయాలపై మేథావి వర్గం బయ టకు రావాలని పిలుపునిచ్చారు. 2019లో పులివర్తి నాని ఎమ్మెల్యే పై రెక్కీ చేశారనే స్థాయికి దిగజారి విమర్శలు చేశారని గుర్తు చేశారు... కొత్తగా నియోజకవర్గానికి వస్తే రౌడీ అని, దళిత ద్రోహి అని ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు ఒక్క పదవైనా ఇచ్చారా... ఒక్క ఉద్యోగం ఇచ్చారా... అని ప్రశ్నించారు. మీ పాలనలో వైసీపీ నాయకులకే న్యా యం జరగడం లేదన్న ఆమె ప్రజలకు ఏం చేస్తారన్నారు. "మేధావులు మౌనం పాటిస్తే మూరు?లు రాజ్యమేలు తున్నారని" కావున మేథావి వర్గం, విద్యార్థులు అవినీతి పాలనపై ఉద్యమించాలన్నారు. ఓటర్లు జాబితాలో అవకతవకలు అరికట్టకపోతే ఢిల్లీ కి వెళ్లి "జంతర్ మంతర్" దగ్గర "ఆమరణ నిరహార దీక్ష" చేస్తానని హెచ్చరించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని 2017 నుంచి దొంగ ఓట్లు నమోదుపై ఐఏఎస్ అధికారితో విచారణ చేపట్టి బాధ్యులు ఎక్కడ ఉన్నా చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు చేపడుతామని స్పష్టం చేశారు.

ఎనర్జీ సెక్రటరీలను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి

---- ఎమ్మెల్యేకు వినతి ----

విశాలాంధ్ర - గూడూరు : ఎనర్జీ సెక్రటరీలను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు శనివారం గూడూరు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థతో 29 విభాగాలను ఏర్పాటు చేశారన్నారు. అందులో ఒక్క ఎనర్జీ కార్యదర్శులు మాత్రమే సచివాల యానికి దూరంగా విద్యుత్ కు సంబంధించిన ప్రతి పనిని చేస్తున్నారన్నారు. అయితే ఎనర్జీ కార్యదర్శులను సచివాలయ కార్యదర్శులుగా ఎందుకు గుర్తించడం లేదన్నారు. ముఖ్యంగా మా డిమాండ్ల సాధనకై నెల రోజులుగా వివిధ రూపాల్లో ప్రభుత్వానికి నిరసన తెలుపుతున్నా మన్నా రు. ముఖ్యంగా ఎనర్జీ కార్యదర్శులను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రొబిషన్ డిక్లరేషన్ జీఎస్ డబ్ల్యూఎస్ ద్వారానే చేసి ఎస్ఆర్ లు ఓపెన్ చేయాల న్నారు.సచివాలయ ఉద్యోగులు మాదిరిగానే 010 ట్రెజరీ నుండి వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ జాబ్ చార్జ్ అనుసరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ కార్యదర్శుల అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ రహీం, జిల్లా కోశాధికారి అనిల్, గూడూరు డివిజన్ నాయకులు, శివ, గౌస్ బాషా, వెంకటేష్, జస్వంత్, చక్ర, జగదీష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్లకు సీపీఐ, కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని గ్రామ సేవకుల భవనం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల నిరవధిక దీక్షలకు శనివారం సీపీఐ, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పరిమళ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి మోదూరు శ్రీనివాసాచారి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని అంగన్వాడీ వర్కర్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నిరవధిక దీక్షలలో సీపీఎం, సీఐటీయూ నాయకులు జోగి శివ కుమార్, పామంజి మణి, బీవీ. రమణయ్య, గోపీనాథ్, సురేష్, బీ. చంద్రయ్య, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -చిత్తూరు: ఎన్నికల పాదయాత్ర లో వందలాది మంది విభిన్న ప్రతిభావంతులకు తోడుగా ఉంటామని ఇచ్చిన మాట ను దాదాపుగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు.శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ తో పాటు చిత్తూరు నగర మేయర్ అముద, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమ కార్యక్రమాలు అందజేయడం జరుగుతుందని,సబ్సిడీ తో కూడిన రుణాలు అర్హులకు మంజూరు చేయడం జరిగిందని,ఇంకా అర్హులు ఉంటే వెంటనే రుణాలు ఇచ్చి వారు వివిధ రంగాలలో ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలో వారికి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దనన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి జిల్లా కేంద్రంలో ఒక భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, ఈ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి రూ.50 లక్షలు మంజూరు చేస్తామన్నారు. చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని,ప్రభుత్వం అందిస్తున్న సహాయం తో మనో ధైర్యం కలిగి అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాష, జిల్లా వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో పోతుగుంట రాజేష్ భేటీ

---- శ్రీకాళహస్తి తాజా రాజకీయాలపై చర్చ ----

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యంత్రి నారా చంద్రబాబునాయుడుతో మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యనాయుడు తనయులు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు భేటీ అయ్యారు. పోతుగుంట రాజేష్ నాయుడుతో పాటు ఆయన సతీమణి చైతన్య ఆదికేశవులు, టీటీడీ మాజీ ఛైర్మన్ దివంగత నేత డీకే ఆదికేశవులు నాయుడు కుమార్తె తేజశ్రీ ఈ భేటీలో పాల్గొన్నారు. వీరితో చంద్రబాబునాయుడు అరగంటకు పైగా మాట్లాడారు. దివంగత నేతలు డీకే ఆదికేశవులు నాయుడు, పోతుగుంట గురవయ్యనాయుడుతో చంద్రబాబునా యుడుకు సన్నిహిత సంబంధం ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. రాజేష్ నాయుడు కలిసిన సందర్భంగా ఆయన తండ్రి పోతుగుంట గురవయ్యనాయుడు మంచి తనం, అంకితభావం, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలను చంద్రబాబునాయుడు నెమరు వేసుకున్నారు. పోతుగుంట గురవయ్యనాయుడు గొప్ప వ్యక్తి అని చంద్రబాబు స్వయంగా కీర్తించారు. అనంతరం శ్రీకాళహస్తి నియో జకవర్గం తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు చంద్రబాబు ఈ సందర్భంగా పోతుగుంట రాజేష్ కు తెలియచేశారు. తగిన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని రాజేష్ నాయుడుకు చంద్రబాబు హామీ ఇచ్చారు. కాగా డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు వినతికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుసానుకూలంగా స్పందించి నట్లు సమాచారం.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభం హర్షణీయం

---- సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా ----

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రైల్వే స్టేషన్ అధికారులు స్పందించి రెడవ పట్టణం నుండి ఒకటవ పట్టణానికి ప్రజలు రాకపో కలు సాగించేందుకు వీలుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పునః ప్రారంభించడం హర్షణీయమని సీపీఐ పట్టణ కార్రదర్శి షేక్. కాలేషా అన్నారు. శనివారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనాలో మూసివేసిన రైల్వే వంతెనను సీపీఐ, ఇన్సాఫ్ సమితిల ఆధ్వర్యంలో చేసిన నిరసనల ఫలితంగా రైల్వే ఉన్నతాధికారులు స్పందించారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లా డుతూ టిడ్కో గృహాలలో మంచినీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. చెట్లు, పుట్టలను తొలగించి టిడ్కో గృహ సము దాయాలలో పాములు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, ఏఐటీయూసీ నాయకులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్.జమాలుల్లా పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసి పూజ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోవింద మాల భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో శనివారం లక్ష తులసి పూజ, కుంకుమార్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనం తరం లయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అన్నప్రసాదాలు స్వీకరించారు.

లక్షలాది మంది పేదవాడి ఆత్మగౌరవం ఉన్న వ్యక్తి
సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని జాతీయ రహదారిపై శనివారం సాయంకాలం నిర్వహి ంచిన సామాజిక సాధికారిక బస్సుయాత్రలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మ నూరు జయరాం, డిప్యూటీ సీఎంలు అంజాద్ భాష, నారా యణ స్వామి, మాజీ మంత్రి అనిల్ కుమార్, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మె ల్సీ భరత్,జడ్పీ చైర్మన్ వాసు, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ,పల మనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పలువురు మాట్లాడు తూ.... లక్షలాది మంది పేదవాడి ఆత్మ గౌరవం ఉన్న వ్యక్తి జగన్మో హన్ రెడ్డి అని తెలిపారు. అదేవిధంగా రాజ్యాధికారం కల్పించిన వ్యక్తి జగన్మో హన్ రెడ్డి అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు మనవడుకు మాత్రం ల్యాబ్ టాప్ లు కావాలి పేద బడు గు బల హీన వర్గాల పిల్లలకు చదువుకునేందుకు ల్యాబ్ ట్యాబ్ లు అవసరం వద్దా అని ఆయన ప్రశ్నించారు. 2014 సంవత్సరంలో జన్మభూమి కమిటీ సభ్యుల వద్దకు వెళ్లిపెన్షన్ కావాలి అని అడుక్కునే వారు.అదేవిధంగా 2019 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వృద్ధులకు వితంతు వులకు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా వారి నివాసాల వద్దకు వెళ్లి పెన్షన్ అందించేవారు కావాలా జన్మభూమి కమిటీ సభ్యులు వద్దకు వెళ్లి అడుక్కునే వారు కావాలా అని ఆయన అన్నారు. 2014 సంవత్సరంలో వైసీపీలో గెలిచి ఒక వ్యక్తి అమ్ముడు పోయారని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. మన పలమనేరు శాసనసభ్యులు డాక్టర్ వెంకటే గౌడను 50, వేలుకు పైగా మెజార్టీతో గెలిపిం చాలన్నారు. 2024 సంవత్సరంలో జరిగే ఎన్ని కల్లో మరల మన శాసనసభ్యుడు వెంకటే గౌడ ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, సింగల్ విండో ప్రెసి డెంట్ రఘునాథ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, శివాలయం చైర్మన్ వీరభద్ర, ఆసుపత్రి అభివృద్ధి కమి టి చైర్మన్ చెంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీ కృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, జడ్పిటిసి మల్లికా రంగనా థం, సింగల్ విండో ప్రెసి డెంట్ రాజారెడ్డి, గంగవ రంకన్వీనర్ మోహన్ రెడ్డి,గిరి రాజారెడ్డి, జడ్పిటిసి పార్వతి చంద్ర, విశ్వనాథ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గుల్జర్ రహీం ఖాన్, రవి, కౌన్సిలర్లు బి ఆర్ సి కుమార్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, కోదండ రామయ్య, హైదర్, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కొండారెడ్డి, షబ్బీర్, చాన్మా కమల్, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గామ శివారులో ఎదురేగి హర్షిత్ రెడ్డికి స్వాగతం

విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరి మండలం కల్ రోడ్డు పల్లి పంచాయతీ మొరవపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. గ్రామ శివార్లలో ఎదురేగి హారతులతో స్వాగతం పలికారు. సంక్షేమాన్ని వివరిస్తూ సమస్యలపై చర్చిస్తూ ప్రజలతో మమేకమైన హర్షిత్ రెడ్డి. గడప గడపకు వచ్చిన హర్షిత్ రెడ్డి పట్ల ఆత్మీయతను పంచుతూ తమ సమస్యలను పంచుకున్న గ్రామస్తులు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిపై పూల వర్షం కురిపిస్తూ ఆదరణ చూపిన జనం. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగరాజు, వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన హాకింగ్స్ పాఠశాల వార్షిక క్రీడా వారోత్సవాలు

విశాలాంధ్ర - కుప్పం : స్థానిక హాకింగ్స్ పాఠశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడా వారోత్సవాలు 15 వ తేదీన ఘనంగా ముగిశాయి. పాఠశాల వ్యవస్థాపకులు హాఫీజ్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ప్రి.కె.జి. నుండి 11 వ తరగతి విద్యార్థులకు అనేక విభాగాలలో రకరకాల క్రీడలు నిర్వహించారు. మొదటి రోజున నిర్వహించిన వివిధ రకాల క్రీడలతోపాటు విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది. క్రీడా వారోత్సవాలలో చివరి రోజున ఫైనల్ మ్యాచ్‌లను వీక్షించడానికి పెద్ద ఎత్తున తల్లిదండ్రులు రావడం విశేషం. ఈ సందర్భంగా హాఫీజ్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయని, క్రీడలలో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఏ క్రీడాకారుడు ఆత్మహత్యకు పాల్పడడని ఆత్మస్థైర్యమే అందుకు కారణమని విద్యార్థులకు హితవు పలికారు. క్రీడా వారోత్సవాలలో విద్యార్థులు చక్కగా రాణించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ముని కృష్ణమ నాయక్ మరియు కుమారి జీవాలను ఆయన అభినందించారు. తమ పాఠ శాల మొదటి నుండే నాణ్యమైన విద్యతోపాటు ప్రతి శనివారం క్రీడలను ప్రోత్సహించే విధంగా బ్యాగ్ ఫ్రీ డే గా ప్రకటించామని దర్శకులు షబ్బీర్ మరియు రఫీక్ పేర్కొన్నారు. ఛాంపియన్ ట్రోఫీని బ్లూ హౌస్ గెలుచుకుంది. ఈ కార్య క్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ అంటోనీ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ అరుణా సింగ్ చౌహన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరదసాయం అందలేదంటూ నిరసన

విశాలాంధ్ర-కోట: కోట మండలం కుక్కపాడు, సూరిశెట్టిపాలెం గ్రామస్తులు తుఫాన్ సాయం అందలేదంటూ శనివారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద వైకాపా సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పనులు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరుచేసిన తుఫాన్ సాయం ఇంతవరకు అధికారులు తమకు అందజేయలేదని ప్రభుత్వం సాయం మంజూరు చేసినప్పటికీ అధికారులు పంపిణీ చేయడంలో నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తుఫాన్ సాయం అందజేయాలని వారు కోరారు. అనంతరం తాసిల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు.

జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి -వినుత కోటా

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర - ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె తొట్టంబేడు మండలం పెన్నలపాడు, పెన్నలపాడు దళితవాడల్లో ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసూదనరెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలు, దోపిడీ గురించి ప్రజలకు తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించి రాష్ట్ర అబివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్యలక్ష్మి, రాజేష్, సురేష్, దినేష్, జ్యోతి రామ్, జనసైనికులు జగదీష్, జానికి రామ్ , పొన్నేశ్, గురుమూర్తి, అభిషేక్ , హేమంత్, బబ్లూ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల వినూత్న నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఐదవ రోజు శనివారం కార్వేటినగరం మంగళవాడి కార్యకర్తలు హెల్పర్లు, వర్కర్లు మూడు మండలాలకు సంబంధించిన వారు వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడిని సిఐటి మండల కార్యదర్శి మమత మాట్లాడుతూ నెలకు 26 వేలు వేతనం ఇచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె ఆదదని పేర్కొన్నారు.అంగన్వాడి కార్యకర్తలు యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. స్వామి వైసీపీ ప్రభుత్వానికి కరుణాచలం దేవుని ప్రార్థించినట్లు వారు పేర్కొన్నారు. ఆలయం ఎదుట 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తెచ్చుకున్నాను. ఈ నిరసన సమ్మె కార్యక్రమంలో సర్వేనెంబర్ కుప్పం శ్రీ రంగరాజపురం మండల కార్యకర్తలు హెల్పర్లు యూనియన్ సంఘం నాయకులు ఉమ్మ,విజయ్, నాగమ్మ,రాధాకృష్ణ,వల్లి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర - కార్వేటీనగరం :మండల పరిది లోని కొల్లాగుంట గ్రామంలో జనసేన నాయకులు పొన్న యుగంధర్ సతీమణి స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేనకు ఒకసారి అవకాశం ఇవ్వాలి అంటూ అక్కడివారిని కోరారు. వైసిపి ప్రభుత్వం పాలనలో అవినీతి అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు.జనసేన,టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.జనసైనికులు శోభన్ బాబు,రాఘవ, నరేష్,సెల్వి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సు కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర -బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-తొట్టంబేడు: దేశ ప్రజల శ్రేయస్సు కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చెప్పారు. తొట్టంబేడు మండలం చోడవరంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల వికాసమే దేశ వికాసమనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నరేంద్ర మోదీ నిరుపేద కుటుంబంలో జన్మించి... చిన్నతనంలో అనేక రకాల కష్టాలు అనుభవించారన్నారు. ఆ అనుభవాలతోనే అట్టడుగు వర్గాల వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జనధనపథకం, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, మహిళ పొదుపు ఇంకా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలకు చక్కటి బాట వేశారన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కందాటి మునిరాజా, సర్పంచ్ వెంకట్రమణారెడ్డి, పంచాయతీ సెక్రటరీ కె. ఆనంద్ బాబు, ఓబీసీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వి రమణ, పగడాల ప్రతాప్, కోట వెంకటేష్, కాశీ రాజనాల, చిత్తికాటు బాలాజీ, వివిధశాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి తిరుపతి లయన్స్ క్లబ్ వితరణ

విశాలాంధ్ర-తిరుపతి :స్థానిక తిరుపతిలోని జగన్మాత చర్చి ఆవరణలో ఉన్నటువంటి వృదాశ్రమానికి తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి. మునికృష్ణ నాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులు, ఆరోగ్య సంరక్షణ కొరకు మందులు, అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని సుమారు రూ.15 వేల విలువ చేసే సామాగ్రిని ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి దాత లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి డాక్టర్ కే. రాజేంద్రప్రసాద్ ఉచితంగా వితరణ చేశారు. మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ అన్ని దానములలో కెల్లా అన్నదానం చాలా గొప్పదన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానంతోపాటు, నిత్యావసర సరుకులు, మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి ముబారక్ బాషా ,కస్పా పద్మనాభన్, తిరుపతి స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమయ్య, కార్యదర్శి వికాస్ ,ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

టాటా ట్రస్ట్స్ఆధ్వర్యంలో తిరుపతికి 'గాంట్ పే ధ్యాన్'

విశాలాంధ్ర - తిరుపతి : బ్రెస్ట్ క్యాన్సర్ ను ప్రారంభ దశలో కనుగొనడము వలన ప్రయోజనాల గురించి అవగాహనను అందించుట లక్ష్యముగా కలిగిన తన మిషన్ ను ముందుకు తీసుకెళ్తూ, టాటా ట్రస్ట్స్ శుక్రవారం తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ - అడ్వాన్స్డ్ రిసెర్చ్ (ఎస్ విఐసిసిఏఆర్) లో నిర్వహించబడిన ఒక ప్రత్యేక ఈవెంట్ ద్వారా ఒక వినూత్న ప్రయత్నము 'గాంట్ పే ధ్యాన్' ను ప్రవేశపెట్టింది. 'కైసే కా క్యాన్సర్' ప్రచారములో భాగంగా, 'గాంట్ పే ధ్యాన్' 'ఆహారములో ముద్దలు' అనే రూపకం ఉపయోగించి అవగానతో పాటు, బహిరంగ సంభాషణలను ప్రోత్సహించడమన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ వైపుకు కమ్యూనిటీ చర్యలకు నడిపించడము మహిళలలో రొమ్ము యొక్క స్వీయ-పరీక్ష యొక్క ప్రాముఖ్యతను ప్రాధాన్యీకరించడం లక్ష్యంగా నిర్వహించబడిందన్నారు. అక్టోబరు బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసములో, రాంచిలో జరిగిన 'గాంట్ పే ధ్యాన్' విజయవంతంగా ప్రారంభించబడిన తరువాత, ఈవెంట రెండవ దశ డిసెంబరు తొలి నాళ్ళలో టాటా మెడికల్ సెంటర్, కోల్కతాలో జరిగింది. మూడవ ఎడిషన్ 'గాంట్ పే ధ్యాన్' ఎస్ విఐసిసిఏఆర్, తిరుపతిలో చెఫ్ శైలజ ఏచూరి, చెఫ్ వరప్రసాద్ కార్త్యాయనిల భాగస్వామ్యంతో జరిగిందన్నారు.స్థానిక కమ్యూనిటీల నుండి ప్రేక్షకులను, ముఖ్యంగా మహిళలను ఈవెంట్ వద్ద ఒక ఇంటరాక్టివ్ వంట సంబంధ ప్రదర్శనతో ఆకట్టుకుంటూ చెఫ్ శైలజ స్థానిక వంటకం టొమాటో బాత్ ను ఒక స్పైసీ ట్విస్ట్‌తో తయారు చేశారన్నారు. ఈ సంప్రదాయిక వంటకాన్ని చేసే సమయంలో ప్రేక్షకులతో సందర్భోచితంగా ఉండేందుకు ఇది దోహదపడిందన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ: రానున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల లో బాగంగ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ చంద్ర బాబు నాయుడు అన్నారు. మండలంలో శనివారం తాసిల్దార్ భార్గవి ఆదేశాలు మేరకు రెవెన్యూ సిబ్బంది మండల ప్రజలకు ఈవిఎంలపై అవగాహన కల్పించారు.బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై ఎన్నికల ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై అవగాహన కలిగివుండాలన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు ,ఓటర్లు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల వీఆర్ఓ లు పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

నగదు రహితంగా ఇంటి పన్నులు వసూలు చేయాలి

సూళ్లూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి రవీంద్రబాబు ఆదేశం

విశాలాంధ్ర-సత్యవేడు:ప్రతి పంచాయతీ పరిధిలోను ఇకపై నగదు రహితంగా ఇంటి పన్నులు వసూలు చేయాలని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి రవీంద్రబాబు ఆదేశించారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన పలు అంశాలపై పంచాయతీ సెక్రటరీలతో డిఎల్పిఓ రవీంద్రబాబు సమీక్షించారు.ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ నగదురహితంగా ఇంటి పన్నులు వసూలు చేయడానికి ఇప్పటికే స్కానర్సు,మిషన్లను పంపిణీ చేశామన్నారు.డిసెంబర్ చివరి నాటికి 30 శాతం,జనవరి 30 నాటికి 60 శాతం,ఫిబ్రవరి చివరినాటికి 100 శాతం ఇంటి పన్నులను వసూలు చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 15 రోజులకు ఒకసారి ఓవర్ హెడ్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్ చేయించి కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు.దోమల నివారణకు మలాథిన్ మందును స్ప్రే చేయడంతో పాటు మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్స్ బాల్స్ను విడిచి పెట్టాలన్నారు.అలాగే తాగునీటి పైపులు దెబ్బతింటే వెంటనే మరమ్మతు సురక్షిత తాగునీటిన సరఫరా చేయడానికి ప్రతి పంచాయతీ సెక్రెటరీ చొరవ చూపాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్, ప్రకాష్,మాధవి,రజిత,సునీల్ కుమార్, జలజశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం వెంకటరాజుల కండ్రిగ వద్ద గ్రావెల్ ట్రిప్పర్ ఢీకొని తీవ్రంగా గాయపడి చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మదనంబెడు వాసి గోపి(40) శుక్రవారం రాత్రి మృతి చెందారు.వివరాలు ఇలా ఉన్నాయి. మదనంబేడు గ్రామానికి చెందిన పార్థసారథి కుమారుడు గోపి ఐస్,ఐస్ క్రీమ్స్ శీతల పదార్థాలను విక్రయిస్తూ బతుకు జీవనం కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో వ్యాపారం ముగించుకుని శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో గోపి ద్విచక్ర వాహనంపై సత్యవేడు నుంచి మదనంబెడు గ్రామం వైపు వస్తున్నారు.అదే సమయంలో వెంకట రాజుల కండ్రిగ ఆది అరుంధతి కాలనీ వద్ద ఎదురుగా వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.దీంతో ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు కావడంతో పాటు గోపి కింద పడి కుప్పకూలాడు.వెంటనే సంఘటన స్థలానికి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో చేరుకొని రోడ్డు ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు. బంధువులు క్షతగాత్రుని చెన్నై స్టాండ్లీ ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ గోపి శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు చెప్పారు.మృతి చెందిన గోపి స్వగ్రామం కార్వేటినగరంగా తెలిసింది. గోపికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

తుఫాను బాధితులను ఆదుకోండి:కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: మిచౌంగ్ తుఫాను బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిచౌంగ్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలంలో వందలాది ఇళ్లు నేల మట్టం అయ్యాయన్నారు. ఇక వందలాది ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. అయితే అధికారులు కొన్ని ఇళు మాత్రమే దెబ్బతిన్నాయని ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం వలన చాలా మందికి పరిహారం అందడం లేదన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను విరమించేది లేదు

అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు హెచ్చరిక

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ... అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత మంత్రులకు అధికారులకు రాతపూర్వకంగా తెలియజేసినప్పటికీ ఈ తేది వరకు కూడా సమస్యను పరిష్కారం చేయకపోగా అంగన్వాడి కార్యకర్తలను బెదిరించడమే కాకుండా అంగన్వాడి కేంద్రాలకు ఉన్న తాళాలను ప్రభుత్వనికి సంబంధించిన సిబ్బంది చేత పగలగొట్టి దొంగలుగా చేయడం తగదన్నారు. ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని విమర్శించారు. అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తాను అని ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే రానున్న ఎన్నికల్లో నీ పతనం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులు రాష్ట్ర నాయకత్వాన్ని చర్చిలకు ఆహ్వానించి సమస్యను సామరస్య పూర్వకంగా చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలకు అతీతంగా ట్రేడ్ యూనియన్లకు అతీతంగా పెద్ద ఎత్తున మిలిటెంట్ పోరాటాలు చేయాల్సి వస్తుందని దీనంతటికీ ప్రభుత్వంమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కార్యదర్శి ఎం. సుబ్రహ్మణ్యం, పట్టణ కార్యదర్శి మంజునాథ్ బాబు ,సిఐటీయు నాయకులు గిరిధర్ గుప్తా, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఏ.గురప్ప,పార్టీ కౌన్సిల్ సభ్యులు టి. సురేష్,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలుశాంతి,రాధమ్మ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయిలో ఢిల్లీలో త్వరలో జరగబోయే త్రోబాల్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక అయినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నంద్యాల జిల్లా నంద్యాల కే ఎన్ ఎం మునిసిపల్ హై స్కూల్ నందు 13 జిల్లాలకు చెందిన అండర్ 14 బాలబాలికల త్రోబాల్ పోటీలు నిర్వహించగా అందులో చిత్తూరు జిల్లాకు చెందిన బాలికల జట్టు రెండవ స్థానాన్ని బాలుర జట్టు మూడవ స్థానాన్ని కైవసం చేసుకుందని, జట్టులో అత్యంత ప్రతిభ కనబరిచి పోటీలో పాల్గొన్న కందూరు ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న హేమశ్రీ 8వ తరగతి చదువుతున్న సాయి కుమార్ త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూరనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఎన్ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2024 మార్చి నెల శ్రీవారి దర్శనం

ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

- వార్షిక తెప్పోత్సవాలు, శ్రీవారి సేవ కోటా విడుదల

విశాలాంధ్ర– తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 2024 మార్చి నెలకు సంబంధించి ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్న దర్శనం, ఆర్జిత సేవా టికెట్ల కోటా వివరాలు ఇలా ఉన్నాయి.– డిసెంబరు 18వ తేదీ ఉదయం 10 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు.– డిసెంబరు 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను విడుదల చేస్తారు.– డిసెంబరు 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి తెప్పోత్సవాల టికెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతారు.– డిసెంబరు 21న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి వర్చువల్ సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తారు.– డిసెంబరు 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు అందుబాటులో ఉంటాయి.– డిసెంబరు 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల దర్శనం, గదుల కోటాను విడుదల చేస్తారు.– డిసెంబరు 23న మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శనటికెట్ల కోటాను విడుదల చేస్తారు.– డిసెంబరు 25న ఉదయం 10 గంటలకు రూ.300/– ప్రత్యేక ప్రవేశ దర్శన టకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతారు.– డిసెంబరు 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేస్తారు. – డిసెంబరు 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవ కోటాను, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 3 గంటలకు పరకామణి సేవ కోటాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

కరువు ప్రాంత విద్యార్థులకు

అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి

- ప్రతి విద్యార్థికి ప్రత్యేక కరువు స్కాలర్షిప్ 15 వేల రూపాయలు అందజేయాలి

-ప్రత్యేక సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి తక్షణమే ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15 వేల రూపాయలను ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి జిల్లా కూడా కరువు కాటకాలతో సతమతమవుతున్న ప్రాంతం అన్నారు. జిల్లాలోని రైతులు కరువు కాటకాలతో అల్లాడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబం నుంచే చాలామంది విద్యార్థులు చదువుకుంటూ ఉన్నారని చెప్పారు. ఈ ప్రాంతంలోని ప్రజలు ఉపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలస వెళున్నారని, వారితో పాటు వారి యొక్క పిల్లలను కూడా తీసుకుంటున్నారని అన్నారు. పిల్లలకు చదువుకోవాలని ఉన్నప్పటికీ వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితుల్లో బాగా లేక చదువును మధ్యలోనే వదిలేసి బాల కార్మికులుగా చాలామంది విద్యార్థులు మారారని తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ జిల్లాలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఫీజులను రద్దుచేసి ప్రతి విద్యార్థికి ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15000 రూపాయల ఇవ్వాలని, ఈ ప్రాంతంలో సీజనల్ లేదా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి పరిస్థితులను రూపుమాపేందుకు దోహదపడుతుందన్నారు. కరువు ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టే అంతవరకు ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్, ఏరియా అధ్యక్షులు చందు, ఏరా ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---- వైభవంగా ----

శ్రీవాణి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

- కవయిత్రి తరిగొండ వెంగమాంబకు ఘన నివాళులు

విశాలాంధ్ర– సత్యవేడు: శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి' ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం శ్రీసిటీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన ప్రఖ్యాత కవయిత్రి, తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రగాఢ భక్తురాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం సంగీత, సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ డా. సాయికృష్ణ యాచేంద్ర, టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య భూమన కుసుమ కుమారి, వెంగమాంబ రీసెర్చ్ స్కాలర్ గంధం శంకర్రావు ముఖ్య అతిధులుగా పాల్గొనగా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలన, కుమారి మల్లాది అనూష ప్రార్థనా గీతంతో ప్రారంభమైన కార్యక్రమంలో తరిగొండ వెంగమాంబ జీవిత విశేషాలు, శ్రీవారిపై ఆమె సాహిత్యం, విశిష్ట శైలి గురించి భూమన్,భూమన కుసుమ కుమారి,శంకర్రావు తమ ప్రసంగంలో వివరిం చారు. ప్రముఖ విద్వాంసులు, స్వరకర్త, గాయకులు, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్, వెంకటగిరి వెలుగోటి రాజకుటుంబ వారసుడు డాక్టర్ వెలు గోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్ర, తరిగొండ వెంగమాంబ స్వరకల్పనలో గాయకులు కొన్నింటిని రాగయుక్తంగా ఆలపించారు.డా.కుసుమ కుమారి మాట్లాడుతూ 'వెంకటాద్రి మహిమ' పురాణం నుంచి 'ద్విపద భాగవతం' వరకు ఆమె రచనలు సరళత, స్పష్టత, ప్రగాఢ భక్తితో ప్రతిధ్వనిస్తాయన్నారు. శ్రీవేంకటేశ్వ రునిపై ఆమెకున్న అమోఘ మైన విశ్వాసం 'ముత్యాల హారతి'లో వ్యక్తమైందని, ఇది నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆచరిస్తున్నట్లు తెలిపారు. తిరుమ లలో ఆచరిస్తున్న ఈ రోజువారీ సేవ, వెంగమాంబ ఆధ్యాత్మిక వారసత్వానికి శాశ్వత నివాళిగా ఆమె పేర్కొన్నారువెంగమాంబ రచనలకపై డా. యాచేంద్ర స్వరకల్పన చేసిన 'ఆడినే శివుడాడీనే', 'ఏమి తపము చేసివమ్మా', 'ఆడెనే బాల కృ ష్ణుడు ఆడెనే', 'బ్రహ్మదేవుడొచ్చెను', మరికొన్ని పాటలను యువ గాయ కులు మల్లాది అనూష, పవిత్ర, శివ శ్రవణ్, నరేష్ కూడా కొన్ని పాటలను ఆలపిం చారు .వీరికి వాయిద్య కళాకారులు బాబు (కీబోర్డు), వెంకట్రావు (తబలా), నటరాజ్ (ఫ్లూట్), చిల్లర సుబ్రమణ్యం (తాళం), శంకర్రావు (వ్యాఖ్యా త) అద్భుతమైన సహకారాన్ని అందించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నా రెడ్డి, శ్రీవాణి ప్రథమ వార్షికోత్సవానికి వచ్చిన అతిథులందరికీ సాదరంగా స్వాగతం పలికి, శ్రీవాణి ద్వారా ఏడాదిగా నిర్వహిస్తున్న వివిధ భక్తిమయ, సంగీత, సాహిత్య ప్రదర్శనలు మరియు సంగీత సాహిత్య ప్రియులను అవి ఎలా ఆకట్టుకుందో వివరించారు. వెంగమాంబ స్వరాంజలి కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ యాచేంద్ర, భూమన్, డా. కుసుమ కుమారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, గతంలో అన్నమయ్య సంకీర్తనావళి తరహాలో ఈ కార్యక్రమం కూడా శ్రీవాణి ద్వారా శ్రీసిటీయేతర ప్రాంతాలకు విస్తరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, తరిగొండ వెంగమాంబ (1730–1817) తన జీవితాన్ని వెంకటేశ్వర స్వామికి అంకితం చేసింది. ఆమె ఔత్సాహిక కవులకు స్ఫూర్తిదాయకంగా, భక్తులలో నమ్మకం, విశ్వాసం నింపే మార్గదర్శిగా మిగిలింది. ఆమె జీవితం మరియు రచనలలోని గొప్పదనం భగవంతుడు, మానవాడు మధ్య కళల యొక్క సామ ర్థ్యాన్ని ఒక వంతెనలా మనకు గుర్తు చేస్తాయి. వెంగమాంబ మనోహరమైన భక్తిమయ రచనలు, చిరస్థాయిగా కొలువుండేలా భక్తుల హృదయాలలో ఆమె సుస్థిరస్థానం పొందింది. ఈమె రచనలలో యక్ష గానాలు, ఆధ్యాత్మిక గేయా లు, పద్యకృ తులు, పద్యకావ్యాలు, ద్విపదకావ్యాలు, తాత్విక కావ్యాలు వంటి వివిధ సాహితీ ప్రక్రియలు దర్శనమిస్తాయి. తాత్విక కావ్యాలలో రాజయోగామృత సారం గొప్ప పేరు పొందింది.శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ పరిసర ప్రాంతాలతో పాటు చెన్నై, నెల్లూరు, సూళూరుపేట ప్రాంతాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.